Registered No. HSE/49. [Price : Rs.3.00 Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 19] AMARAVATI, MONDAY, 30th NOVEMBER, 2020.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 30th November, 2020.

## L. A. BILL No. 19 of 2020.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH GAMING ACT, 1974.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy First year of the Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Gaming (Amendment) Act, 2020. — Short tiltle and commencement.

(2) It shall be deemed to have come into force on and from the 25th September 2020.

2. In the Andhra Pradesh Gaming Act, 1974, (hereinafter referred to as the Principal Act), in section 2,- — Amendment of section 2.

(1) in sub-section (1) — Act No. 27 of 1974.

(a) In clause (i), in sub-clause (f) after the words "any house, room, tent, enclosure, vehicle, vessel", the words "cyber space" shall be inserted.

(b) For clause (ii) along with the Explanation thereunder, the following clause shall be substituted, namely:-

"(ii) in the case of any other form of gaming, any house, room, tent, enclosure, vehicle, vessel, cyber space or any place whatsoever in which any instrument of gaming are kept or used for the profit or gain of the person owning, occupying, using or keeping such house, room, tent, enclosure, vehicle, vessel, cyber space or any place whether by way of charge, for the use of such house, room, tent, enclosure, vehicle, vessel, cyber space or any place or instruments of gaming or otherwise howsoever ;

**Explanation** :- For the purpose of clause(ii), any premise or place or cyber space belonging to or occupied by a club, society, company or other associations of persons, whether incorporated or not, which is used or kept for the purpose of gaming shall be deemed to be a common gaming house notwithstanding that there is no profit or gain for the club, society, company or other associations of persons on account thereof."

(2) In sub-section (2),-

(a) After the words "mutka or satta," the words "or playing online game for winning money or any other stakes," shall be inserted;

(b) in the Explanation thereunder, for clause (i), the following clause shall be substituted, namely,-

"(i) Wagering or betting shall include,-

(a) collection or soliciting of bets;

(b) the receipt or distribution of winning or prizes in money or otherwise in respect of any wager or bet;

(c) any act which is intended to aid, induce, solicit or facilitate wagering or betting or such collection, soliciting, receipt or distribution;

(d) any act of risking money or playing stakes or otherwise on the result of a game or an event including on a game of skill.

(e) any action specified in sub-clauses (a) to (d) carried out directly or indirectly by the players playing any game or by any third parties.".

(3) for sub-section (4), the following sub-section shall be substituted, namely, -

"(4) "Instruments of gaming" includes cards, dice, gaming, tables, or cloths boards or any other article used for intended to be used physically or in any virtual or intangible mode including electronically as a subject or means of gaming, any document, electronic form or record, digital form or record used or intended to be used as a register or record or evidence of any gaming, the proceeds of any gaming which includes online electronic transfer of funds or transactions and any winnings or prizes in money or otherwise, distributed or intended to be distributed in respect of any gaming.".

**3.** In the principal Act, in section 3,- Amendment of section 3.

(1) For sub-section (1), except Explanation, the following shall be substituted, namely,-

"(1) Any person who opens, keeps, operates, uses or permits to be used any common gaming house or online gaming or conducts or assists in conducting the business of any common gaming house or advances or furnishes money for gaming therein, shall be punishable,-

(i) For the first offence, with imprisonment for a term which may extend to one(1) year and with fine which may extend to Rs.5,000/- (Rupees Five Thousand only); but in the absence of special reasons to be recorded in writing, the punishment awarded under this clause shall be imprisonment for not less than three (3) months and fine not less than Rs.3,000/- (Rupees Three Thousand only);

(ii) For every subsequent offence, with imprisonment for a term which may extend to two(2) years and with fine which may extend to Rs. 10,000/- (Rupees Ten Thousand only), but in absence of special reasons to be recorded in writing the punishment awarded under this clause shall be-

(a) For a second offence, imprisonment for not less than six (6) months and fine not less than Rs. 5,000/- (Rupees Five Thousand only);

(b) For a third or subsequent offence, imprisonment for not less than one (1) year and fine of not less than Rs. 10,000/- (Rupees Ten Thousand only).".

Insertion of new section 3A.

**4.** After section 3, the following new section shall be inserted, namely,-

Offences by companies

**"3A.** Where a person committing a contravention of section or any other provisions of this Act is a every person who, at the time of the contravention was committed, was in charge of, and was responsible to the company, for the conduct of the business of the company as well as the company, its managing directors and other directors, shall be deemed to be guilty of the contravention and shall be liable to be proceeded against and punishable accordingly:

Provided that nothing contained in this section shall render any such person liable to punishment if he proves that the contravention took place without his knowledge of that he exercised all due diligence to prevent such contravention.".

Amendment of section 4.

**5.** In the principal Act, for section 4, except the Explanation thereunder, the following shall be substituted, namely,-

Penalty for being found gaming in a common gaming house.

"4. whoever is found gaming or present for the purpose of gaming in a common gaming house shall, on conviction, be punishable with imprisonment for a term which may extend to six (6) months or with fine which may extend to Rs.3,000/- (Rupees Three Thousand only) or with both.".

Substitution of section 5.

**6.** In the principal Act, for section 5 along with the marginal heading, the following shall be substituted, namely-

Offences are cognizable and non-bailable.

"5. (1) Every offence under this Act is cognizable and non-bailable.

(2) Any Police Officer not below the rank of Sub- Inspector of Police has got authority :-

(i) to enter any place and at any time with such force and with such assistance as may be found necessary;

(ii) to arrest all persons found therein;

(iii) to search all such persons and all parts of such place; and

(iv) to seize-

(a) all money found with such persons;

(b) all instruments of gaming; and

(c) all moneys, all securities for money and articles of value reasonably suspected to have been used or intended to be used for the purpose of gaming which are found in such place;

(v) to freeze bank accounts which are used for the purpose of gaming."

7. In the principal Act, for section 6 along with the marginal heading, the following shall be substituted, namely,- *Substitution of section 6.*

*Instrument of gaming found in a place entered or secured to be evidence that place is common gaming house.*

"6. where any instrument of gaming or its facilities found in any place entered or searched, on or about person found therein, it shall be presumed that such place is used as a common gaming house and that the persons found therein were present there for the of gaming although no gaming was actually seen by police officer or any of his assistants.".

8. In the principal Act, for section 7 along with the marginal heading, the following shall be substituted, namely,- *Substitution of section 7.*

*Provisions of sections 4 and 6 not to apply in certain cases*

"7. Nothing in the Explanation to section 4 or in section 6 shall apply to persons found in a premise or place belonging to or occupied by a club, society, company or other association of persons, whether incorporated or not, unless such persons are actually found gaming or facilitating such gaming in any manner in such premises or place."

9. In the principal Act, for section 15 along with marginal heading, the following shall be substituted, namely,- *Substitution of section 15.*

*Overriding effect.*

"15. The provisions of this Act, shall have the effect notwithstanding anything inconsistent therewith in any other law for the time being in force.".

10. (1) The Andhra Pradesh Gaming (Amendment) Ordinance, 2020 is hereby repealed. *Repeal of Ordinance No. 13 of 2020.*

(2) Notwithstanding such repeal, anything done or any action taken in the exercise of any power conferred by or under the said Ordinance shall be deemed to have been done or taken in the exercise of the powers conferred by or under this Act as if this Act were in force on the day on which such thing was done or action was taken.

## STATEMENT OF OBJECTS AND REASONS

With the development of technology and mass Communications, the internet has opened up many opportunities for online activities. One such recent development of the Internet has been online gambling. This has transformed the nature of gambling and has widened scope. It is no longer restricted to traditional gambling house, as it can now be played from the cyberspace which is accessible 24/7 and for 365 days. The said development has given rise to issues like problem gambling in which the gambler participate in gambling to the point where it causes serious harm to oneself and others. Another problem is that online gambling can induce criminal behaviour in the society and can increase the number of organized crimes like money laundering and fraud etc. Many internet, websites which claim to provide gambling services are not authentic and there are no regulatory measures to check the legitimacy of these sites which, makes it really easy for these sites to defraud the consumers and raises a lot of security and privacy issues.

The reason Internet gambling is becoming an issue is because of the rapid growth in its market and there is a lot of ambiguity regarding the legality due to lack of a comprehensive law to deal and address the issues related to it. Therefore, it becomes immensely important that the laws relating to gaming and betting should be reviewed in order to bring the online gaming within the purview of the Gaming Act.

Based on the recommendations of the Additional Director General of Police, Crime Investigation Department, Andhra Pradesh, it is proposed to make necessary amendments to the Andhra Pradesh Gaming Act, 1974 for abolition on the representations submitted by the civilians.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Gaming (Amendment) Ordinance, 2020 (A.P. Ordinance No. 13 of 2020) was promulgated by the Governor on the 23rd September, 2020.

The Bills seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**MEKATHOTI SUCHARITHA,**
MINISTER FOR HOME AND
DISASTER MANAGEMENT.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Gaming (Amendment) Bill, 2020. after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**MEKATHOTI SUCHARITHA,**
MINISTER FOR HOME AND
DISASTER MANAGEMENT.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2020, నవంబర్ 30వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2020లోని 19వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ జూదముల చట్టము, 1974ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఒకటవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది,-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ జూదముల (సవరణ) చట్టము, 2020 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 2020, సెప్టెంబరు 25వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ జూదముల చట్టము, 1974 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో, 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1974లోని 27వ చట్టము.

(1) ఉప-పరిచ్ఛేదము (1)లో,-

(ఎ) ఖండము (i)లోని ఉప-ఖండము (ఎఫ్)లో "ఏదేని గృహము, గది, టెంటు, ఆవరణ, వాహనము, పాత్ర" అను పదముల తరువాత "సైబర్‌స్పేస్" అను పదమును చొప్పించవలెను.

(బి) విశదీకరణతో పాటు ఖండము (ii)కు బదులుగా ఈ క్రింది ఖండమును ఉంచవలెను, అదేదనగా:-

"(ii) ఏదేని ఇతర రూపములో ఉన్న జూదము విషయంలో, అట్టి గృహము, గది, టెంటు, ఆవరణ, వాహనము, పాత్ర, సైబర్‌స్పేస్ లేదా ఏదేని ప్రదేశము లేదా జూదముల పరికరాలు లేదా ఇతరత్రా అవి ఏమైనప్పటికీ వాటిని ఉపయోగించుట కొరకు చార్జీ చేయుట ద్వారా గాని లేదా ఇతర విధముగా గాని అట్టి గృహము, గది, టెంటు, ఆవరణ, వాహనము, పాత్ర, సైబర్‌స్పేస్ లేదా ఏదేని ప్రదేశమును కలిగియున్న, స్వాధీనమును కలిగియున్న దానిని ఉపయోగించుచున్న లేదా నిర్వహించుచున్న వ్యక్తి లాభము లేదా ప్రయోజనము కొరకు ఏదేని జూదముల పరికరాలను ఉంచిన లేదా వాటి కొరకు ఉపయోగించిన ఏదేని గృహము, గది, టెంటు, ఆవరణ, వాహనము, పాత్ర, సైబర్‌స్పేస్ లేదా ఏదేని ప్రదేశము, అది ఏదైనప్పటికీ;

**విశదీకరణ :** ఖండము (ii) ప్రయోజనము నిమిత్తము, జూదమాడుట కొరకు ఉపయోగించిన లేదా నిర్వహించిన క్లబ్బు, సొసైటీ, కంపెనీ లేదా ఇతర వ్యక్తుల సంఘమునకు చెందిన లేదా దాని స్వాధీనములో ఉన్నట్టి ఏదేని ఆవరణ లేదా ప్రదేశము లేదా సైబర్‌స్పేస్‌ను అది నిగమిత మొనర్చబడినదైనా గాని లేదా లేకపోయినా గాని, దాని వలన క్లబ్బు, సొసైటీ, కంపెనీ లేదా ఇతర వ్యక్తుల సంఘమునకు ఎట్టి లాభము లేక ప్రయోజనము లేనప్పటికీ దానిని ఒక సామాన్య జూద గృహంగా భావించవలెను."

(2) ఉప-పరిచ్ఛేదము (2)లో,-

(ఎ) "మట్కా లేక సట్టా" అను పదముల తరువాత "లేదా పైకమును గెలుచుటకు లేక ఏదేని ఇతర పందెముల కొరకు ఆన్‌లైను జూదమును ఆడుట" అను పదములను చొప్పించవలెను;

(బి) దాని క్రింద విశదీకరణలో ఖండము (i)కు బదులుగా ఈ క్రింది ఖండమును ఉంచవలెను, అదేదనగా,-

"(i) ఫణంగా పెట్టుట లేదా పందెము ఒడ్డుటలో,-

ఎ. పందెములను కూడగట్టుట లేదా పందెములను వేయమని కోరుట;

బి. ఏదేని ఫణం లేదా పందెము విషయములో పైకముగా గెలిచిన బహుమతులను లేక ఇతరమైన వాటిని స్వీకరించుట లేదా పంచుట;

సి. ఫణంగా పెట్టుట లేదా పందెము ఒడ్డుట లేదా అట్టి వాటిని కూడగట్టుట, కోరుట, స్వీకరణ లేదా పంపిణీకి సహాయము చేయుటకు, ప్రోత్సహించుటకు, కోరుటకు లేక వీలు కల్పించుటకు ఉద్దేశించిన ఏదేని చర్య;

డి. జూదము లేదా నైపుణ్యముతో కూడిన జూదపు సంఘటన ఫలితము ఆధారముగా పైకము నష్టపోవుటకు లేదా పందెములను ఆడుటకు లేక ఇతర విధమైన ఏదేని చర్య;

ఇ. ఏదేని జూదమును ఆడుచున్న ఆటగాళ్ళచే లేక ఎవరేని తృతీయపక్ష పార్టీలచే ప్రత్యక్షముగా లేక పరోక్షముగా నిర్వహించబడిన (ఎ) నుండి (డి) వరకు గల ఉప-ఖండములలో నిర్దేశించిన ఏదేని చర్య.".

(3) ఉప-పరిచ్ఛేదము (4)కు బదులుగా ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును ఉంచవలెను, అదేదనగా,-

"(4) "జూదముల పరికరములు"లో జూదము అంశముగా లేదా సాధనములుగా ఎలక్ట్రానికల్ విధానముతో సహా భౌతికముగా లేక ఏదేని వాస్తవ లేదా కనిపించని విధానములో ఉపయోగించిన లేదా ఉపయోగించుటకు ఉద్దేశించిన కార్డులు, పాచికలు, జూదమాడుటకు ఉపయోగించు బల్లలు లేక క్లాత్ బోర్డులు లేక ఏదేని ఇతర వస్తువు, ఏదేని జూదమునకు రిజిస్టరు లేక రికార్డు లేక సాక్ష్యముగా ఉపయోగించిన లేదా ఉపయోగించుటకు ఉద్దేశించిన ఏదేని దస్తావేజు, ఎలక్ట్రానిక్ రూపములోని రికార్డు, డిజిటల్ రూపములోని రికార్డు, నిధులు లేదా వ్యవహారముల ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బదిలీ మరియు ఏదేని జూదమునకు సంబంధించి పంపిణీచేసిన లేదా పంపిణీ చేయుటకు ఉద్దేశించిన ఏదేని గెలుపులు లేక పైకము లేక ఇతర విధముగా బహుమతులతో కూడిన ఏదేని జూదముల రాబడుల మొత్తము చేరియుండును."

3. ప్రధాన చట్టములోని 3వ పరిచ్ఛేదములో,- 3వ పరిచ్ఛేదమునకు సవరణ.

(1) ఉప-పరిచ్ఛేదము (1)కి బదులుగా, విశదీకరణ తప్ప, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(1) ఏదేని సామాన్య జూద గృహమును లేదా ఆన్‌లైన్ జూదమును ప్రారంభించు, నిర్వహించు, నడుపు, ఉపయోగించు లేదా ఉపయోగించుటకు అనుమతించునట్టి లేదా ఏదేని సామాన్య జూదగృహ వ్యాపారమును నిర్వహించుటలో సహాయపడునట్టి లేదా అందులో జూదమాడుటకు పైకమును ముందుగా ఇచ్చు లేక సమకూర్చునట్టి ఎవరేని వ్యక్తి-

(i) మొదటి అపరాధమునకు ఒక (1) సంవత్సరము వరకు ఉండదగు కారావాసముతోనూ మరియు రూ. 5000/-ల (ఐదువేల రూపాయలు మాత్రమే) వరకు ఉండదగు జరిమానాతోనూ శిక్షింపబడుదురు; అయితే, వ్రాతపూర్వకముగా నమోదు చేయబడు ప్రత్యేక కారణములు లేనపుడు, ఈ ఖండము క్రింద విధించు శిక్ష, మూడు (3) నెలలకు తక్కువ కాని కారావాసము మరియు రూ. 3000/-ల (మూడువేల రూపాయలు మాత్రమే)లకు తక్కువ కాని జరిమానాగా ఉండవలెను.

(ii) ప్రతియొక తదుపరి అపరాధమునకు రెండు (2) సంవత్సరముల వరకు ఉండదగు కారావాసముతోనూ మరియు రూ. 10,000/- (పదివేల రూపాయలు మాత్రమే)ల వరకు ఉండదగు జరిమానాతోనూ శిక్షింపబడుదురు; అయితే, వ్రాతపూర్వకముగా నమోదు చేయబడు ప్రత్యేక కారణములు లేనపుడు, ఈ ఖండము క్రింద విధించు శిక్ష-

(ఎ) రెండవ అపరాధమునకు ఆరు (6) మాసములకు తక్కువకాని కారావాసము మరియు రూ. 5,000/- (ఐదువేల రూపాయలు మాత్రమే)లకు తక్కువ కాని జరిమానాగా ఉండవలెను.

(బి) మూడవ లేదా తదుపరి అపరాధమునకు ఒక (1) సంవత్సరమునకు తక్కువ కాని కారావాసము మరియు రూ. 10,000/- (పదివేల రూపాయలు మాత్రమే)లకు తక్కువ కాని జరిమానాగా ఉండవలెను.".

4. 3వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,- 3ఏ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

కంపెనీలచే అపరాధములు. "3ఏ. ఈ చట్టములోని ఈ పరిచ్ఛేదము లేక ఏదేని ఇతర నిబంధనలను ఉల్లంఘించిన వ్యక్తి ఒక కంపెనీ అయినపుడు, అట్టి ఉల్లంఘన జరిగినపుడు ఆ కంపెనీకి ఇన్‌ఛార్జ్‌గా ఉన్నట్టి మరియు సదరు కంపెనీ వ్యాపార నిర్వహణకు, అదే విధముగా ఆ కంపెనీకీ బాధ్యత వహించునట్టి ప్రతి వ్యక్తి, దాని మేనేజింగు డైరెక్టర్లు మరియు ఇతర డైరెక్టర్లు అట్టి ఉల్లంఘనకు దోషులుగా భావించబడవలెను మరియు తదనుసారముగా చర్యలు తీసుకొనబడి శిక్షింపబడుటకు లోనుకావలెను;

అయితే, ఎవరేని అట్టి వ్యక్తి తనకు తెలియకుండా అట్టి ఉల్లంఘన జరిగినదని మరియు సదరు ఉల్లంఘనను నివారించుటకు తగిన శ్రద్ధను తాను తీసుకొనినట్లు రుజువు చేసినచో, పరిచ్ఛేదములో ఉన్నదేదీ అతనిని ఏ శిక్షకు గురి చేయదు.".

4వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టములోని విశదీకరణ తప్ప, 4వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

సాధారణముగా జూద గృహములో జూదము ఆడుతూ కనుగొనబడిన దానికి పెనాల్టీ.

"4. సాధారణముగా జూద గృహములో జూదమాడుతూ కనుగొనబడిన లేదా జూదమాడు నిమిత్తం హాజరుగా ఉన్నట్టి ఎవరైనా వ్యక్తి దోషస్థాపన చేయబడిన మీదట, ఆరు (6) మాసముల వరకు ఉండగల కారావాసముతోనూ లేదా రూ.3000/- (మూడువేల రూపాయలు మాత్రమే)ల దాకా ఉండగల జరిమానాతోనూ లేదా రెండింటితోనూ శిక్షింపబడుదురు.".

5వ పరిచ్ఛేదమును ఉంచుట.

6. ప్రధాన చట్టములో మార్జినల్ శీర్షికతో సహా 5వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

అపరాధములు విచారణ చేయదగినవి మరియు జామీను ఇవ్వదగనివి.

"5.(1) ఈ చట్టము క్రింద ప్రతి అపరాధము విచారణ చేయదగినది మరియు జామీను ఇవ్వదగనివి.

(2) పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు హోదాకు తక్కువ కాని ఎవరేని పోలీసు అధికారి ఈ క్రింది వాటికి అధికారము కలిగి ఉందురు:-

(i) అవసరమని భావించబడునట్టి బలగము మరియు అట్టి సహాయముతో ఏదేని ప్రదేశములోనికి ఏదేని సమయములో ప్రవేశించుటకు;

(ii) అందులో కనుగొనబడిన వ్యక్తులందరినీ అరెస్టు చేయుటకు;

(iii) అట్టి ప్రదేశములోని వ్యక్తులను మరియు దాని యొక్క అన్ని భాగములను తనిఖీచేయుటకు; మరియు

(iv) ఈ క్రింది వాటిని స్వాధీనం చేసుకొనుటకు-

(ఎ) అట్టి వ్యక్తులతో పాటు కనుగొనబడిన మొత్తము పైకము;

(బి) జూదమాడుటకు సంబంధించిన అన్నీ పరికరాలు; మరియు

(సి) అట్టి ప్రదేశములో కనుగొనబడిన జూదమాడు నిమిత్తము ఉపయోగించిన లేదా ఉపయోగించుటకు ఉద్దేశించినట్లుగా సహేతుకముగా అనుమానించబడిన అన్ని పైకములు, పైకము కొరకు అన్ని సెక్యూరిటీలు మరియు విలువైన వస్తువులు;

(v) జూదమాడు నిమిత్తం ఉపయోగించిన బ్యాంకు అకౌంట్లను స్తంభింపచేయుటకు."

7. ప్రధాన చట్టములో మార్జినల్ శీర్షికతో పాటు 6వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 6వ పరిచ్ఛేదమును ఉంచుట.

ప్రవేశించిన ప్రదేశములో కనుగొనబడినట్లుగా లేదా సాధారణముగా జూద గృహము ఉన్న ప్రాంతముగా ఉన్నదనుటకు సాక్ష్యముగా పొందిన జూదమాడుటకు ఉపయోగించిన పరికరము.

"6. అందులో కనుగొనబడిన వ్యక్తిపై లేదా అతని గురించి ప్రవేశించిన ప్రదేశములో లేదా అతనిని సోదా చేసినపుడు ఏదేని జూదమాడు పరికరము లేదా దాని సదుపాయమును కనుగొనినపుడు, అట్టి ప్రదేశము సాధారణముగా జూదమాడు గృహముగా ఉపయోగించబడినదని మరియు అందులో కనుగొనబడినట్టి వ్యక్తులు జూదమాడుట పోలీసు అధికారి లేదా ఎవరేని అతని సహాయకులుచే వాస్తవముగా చూడబడనప్పటికీ వారు జూదమాడు నిమిత్తము అక్కడ ఉన్నట్లుగా భావించబడవలెను.".

8. ప్రధాన చట్టములో మార్జినల్ శీర్షికతోపాటు 7వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 7వ పరిచ్ఛేదమును ఉంచుట.

కొన్ని కేసులలో 4 మరియు 6 పరిచ్ఛేదములలోని నిబంధనలు వర్తించకుండుట.

"7. 4వ పరిచ్ఛేదమునకు గల విశదీకరణలోను లేదా 6వ పరిచ్ఛేదములో ఉన్నదేదీ, ఎవరేని వ్యక్తులు అట్టి ఆవరణలు లేదా ప్రదేశములో ఏదేని రీతిలో వాస్తవముగా జూదమాడుతున్నట్లుగా లేదా అట్టి జూదమునకు వీలు కల్పిస్తున్నట్లుగా కనుగొనబడిననే తప్ప ఏదేని క్లబ్బు, సొసైటీ, కంపెనీ లేదా ఇతర వ్యక్తుల సంఘమునకు చెందిన లేదా వాటి ఆధీనములో ఉన్నట్టి ఆవరణ లేదా ప్రదేశములో కనుగొనబడిన వ్యక్తులకు వర్తించదు.".

9. ప్రధాన చట్టములో మార్జినల్ శీర్షికతో సహా 15వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 15వ పరిచ్ఛేదమును ఉంచుట.

అధిగమించు ప్రభావము.

"15. ఈ చట్టములోని నిబంధనలు, ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏదేని ఇతర శాసనములో దానికి అసంగతముగా ఏమి ఉన్నప్పటికీ ప్రభావమును కలిగి ఉండును.".

10. (1) ఆంధ్రప్రదేశ్ జూదముల (సవరణ) అధ్యాదేశము, 2020 ఇందుమూలముగా రద్దు చేయబడినది. 2020లోని 13వ అధ్యాదేశము రద్దు.

(2) అట్లు రద్దు చేసినప్పటికీ, సదరు అధ్యాదేశము క్రింద ఇవ్వబడిన ఏదేని అధికారము ద్వారా ఏదేని పని చేసిన లేదా ఏదేని చర్య తీసుకొన్నట్లయితే ఈ చట్టము అమలులోవున్న తేదీన అట్టి పని జరిగిన లేదా చర్య తీసుకొన్నప్పుడు ఈ చట్టము క్రింద ఇవ్వబడిన అధికారము ద్వారా ఏదేని పని చేసినట్లు లేదా ఏదేని చర్య తీసుకొన్నట్లుగానే భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

సాంకేతిక పరిజ్ఞానము మరియు మాస్ కమ్యూనికేషన్స్ అభివృద్ధి చెందుట వలన ఆన్‌లైన్ కార్యకలాపములకు ఇంటర్‌నెట్ అనేక అవకాశములను కల్పించింది. ఇంటర్‌నెట్ యొక్క అట్టి ఇటీవలి పరిణామం ఒకటి 'ఆన్‌లైన్ జూదం'. ఇది జూదం స్వభావాన్ని మార్చివేసి దాని పరిధిని విస్తృతం చేసింది. ఇది ఎంత మాత్రం వాడుకలో ఉన్న జూద గృహానికే పరిమితం కాలేదు. ఎందుకంటే ప్రస్తుతం ఇది సైబర్‌స్పేస్ నుండి ఆడదానికి 24/7 మరియు 365 రోజులూ అందుబాటులో ఉంది. సదరు పరిణామం, జూదం తనకు మరియు ఇతరులకు తీవ్రమైన హానిని కలిగించే స్థాయిలో అతను జూదంలో పాల్గొనడం వంటి సమస్యలకు దారితీసింది. మరొక సమస్య ఏమిటంటే, ఆన్‌లైన్ జూదం, సమాజంలో నేర ప్రవర్తనను ప్రేరేపిస్తుంది మరియు అక్రమ ద్రవ్య వినియోగం, మోసం వంటి అనేక వ్యవస్థీకృత నేరాలను పెంచుతుంది. జూద కార్యములకు వీలుకల్పించే అనేక ఇంటర్‌నెట్, వెబ్‌సైట్లు ప్రామాణికమైనవి కావు. మరియు ఈ సైట్ల చట్టబద్ధతను అదుపు చేయడానికి నియంత్రణ చర్యలు ఏవీ లేవు. అందువలన ఇది వినియోగదారులను మోసం చేయడానికి ఈ సైట్లకు సులభతరం చేస్తుంది మరియు చాలా భద్రత మరియు గోప్యతా సమస్యలను కలుగజేస్తుంది.

ఇంటర్‌నెట్ జూదం మార్కెట్‌లో అది వేగంగా పెరుగతున్న కారణంగా అది ఒక సమస్యగా తయారవుతున్నది. దానికి సంబంధించిన సమస్యలను ఎదుర్కొని, పరిష్కరించడానికై ఒక సమగ్ర శాసనము లేనందున దాని చట్టబద్ధతకు సంబంధించి చాలా సందిగ్ధత నెలకొన్నది. అందుచేత, ఆన్‌లైన్ జూదమును, జూదముల చట్టము పరిధిలోనికి తీసుకురావడానికిగాను జూదము మరియు పందెం ఒడ్డుటకు సంబంధించిన శాసనములను సమీక్షించుట చాలా ముఖ్యమైనదిగా ఉంది.

ఆంధ్రప్రదేశ్ నేరపరిశోధన శాఖ అదనపు పోలీసు డైరెక్టరు జనరలు సిఫారసులపై ఆధారపడి, పౌరులు సమర్పించిన విన్నపములపై నిర్మూలన కొరకు ఆంధ్రప్రదేశ్ జూదముల చట్టము, 1974కు అవసరమైన సవరణలను చేయుటకు ప్రతిపాదించడమైనది.

శాసనసభ ప్రోరోగ్ చేయబడి అప్పట్లో సమావేశములో లేనందుననూ మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు పరచవలెనని భావించినందుననూ ఆంధ్రప్రదేశ్ జూదముల (సవరణ) అధ్యాదేశము, 2020 (2020లో 13వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 2020 సెప్టెంబరు 23వ తేదీన గవర్నరు జారీ చేశారు.

ఈ బిల్లు సదరు అధ్యాదేశము స్థానే మరియు పై నిర్ణయాన్ని అమలు చేయుటకు ఉద్దేశించడమైనది.

మేకతోటి సుచరిత

హోమ్ మరియు విపత్తు నిర్వహణ శాఖమంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ జూదముల (సవరణ) బిల్లు, 2020 ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

మేకతోటి సుచరిత
హోమ్ మరియు విపత్తు నిర్వహణ శాఖమంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
**రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.**

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.